GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 20 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## గ్రామాలలో 'స్పెషల్
# ఆఫీసర్ల జాడేది'?




- గ్రామాలపై అవగాహన లేని ఆఫీసర్లకు అభివృద్ధి సాధ్యమేనా
- గ్రామాల్లో కనిపించని స్పెషల్ ఆఫీసర్లు..ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు
- బాధ్యతలు భారంగా మారిన విధి నిర్వహణలో కార్యదర్శులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. అయితే గ్రామాల్లో అభివృద్ధి ముందుకు సాగాలని ఉద్దేశంతో నియమిస్తే వారు మాత్రం గ్రామాలలో కన్పించడం లేదు. తమ గ్రామాలకు నియమించిన ఆ స్పెషలధికారి పేరు, ఆఫీసర్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచకపోవడంతో ఆ గ్రామ ప్రజలు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమస్యల గురించి ఏది అడిగిన గ్రామ పంచాయతీ కార్యదర్శి చెప్పండని సమాధానం వస్తుందని దీంతో కార్యదర్శి అన్ని తామై నడిపిస్తున్నారని ఈ మాత్రం దానికి స్పెషల్ ఆఫీసర్లు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లకు కేటాయించిన పంచాయతీలకు ఇప్పటివరకు సరిగ్గా హాజరు

మిగతా 3లో




# జిల్లాలో నేర సమీక్షా సమావేశం

- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి.
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్
- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృషి సారించి, ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల పైన అవగాహన కల్పించాలి
- వినాయక చవితి, ఈద్ మిలాద్ ఉన్నబీ పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి
- విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జిల్లా పోలీసు అధికారులకు పతకాలు.

2లో

# సమాజంలో మార్పు కోసం సామాన్యుడి వేదన



- మార్పు అంటే మనలో రావాలి, గ్రంథాలయాల్లోని పుస్తకాల్లో కాదు
- పైసలిస్తే ఓటేస్తాం అనే వారికి ప్రశ్నించే హక్కు ఎక్కడిది?
- రాజకీయం అంటే ఉద్యోగం కాదు ప్రజా సేవకులుగా తాము మోసే బాధ్యత

7లో

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి

**మునుగోడులో కాంగ్రెస్ నేతలపై టిఆర్ఎస్ నేతలు ఫైర్**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతల మీద మండిపడ్డారు..మండల నాయకులు పగిల్ల సతీష్ , మారగొని అంజయ్య, పొలగోని సైదులు,జాల నాగరాజు పాల్గొని మాట్లాడారు..మునుగోడు నియోజకవర్గం అబివృద్ధి చెందింది అంటే అది మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోనే అన్నారు.. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు మీద సవితి ప్రేమ ఉంది తప్పితే తల్లిప్రేమ కాదని ఎద్దేవా చేశారు.తనకు మంత్రి పదవి మీద ఉన్నది కాని మునుగోడు అబివృద్ధి మీద లేదని,,ప్రతి పక్షంలో ఉన్నపుడు నిధులు లేవన్నారు..గతంలో మేము ఇంటింటికి పోయి కంటి పరీక్షలు నిర్వహించామని,గతంలో ఇంటింటికి నీరు అందించిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదని అన్నారు. 570 కోట్లు తెచ్చి మునుగోడు నియోజకవర్గాని అభివృద్ధి చేయాలని ముందుకు సాగారని ,,ఘట్టుప్పల ను మండలము ఏర్పాటు చేశారు,చండూరు రెవెన్యూ డివిజన్ గా మార్చారని గుర్తుకు తెచ్చారు..420 తప్పుడు వాగ్దానాలు చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు ఇప్పటివరకు ఏమి అబివృద్ధి చేశారని ,ప్రశ్నించారు..మునుగోడులో ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా అని



చూస్తుంద్రు ప్రజలు కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్తారన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని, కచ్చితంగా ప్రతి అడుగు నా ప్రశ్నిస్తామని, కల్లబొల్లి మాటలకు కేసులకు ఎవరు బెదర్భోరని ,ప్రభాకర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయాలని,మునుగోడు ను మున్సిపాలిటీ చేస్తామన్న మాట ఎక్కడికి పోయావని,,అబివృద్ధి చేసిన నాయకుడిని విమర్శించే స్థాయి మీది కాదని హెచ్చరించారు.. నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి, యడవెల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు, ఎల్లంకి యాదగిరి, మదనబోయిన పరమేష్,దోటి కర్ణాకర్,,దుబ్బ రాజశేఖర్, వట్టికోటి నరసింహ, సాదు రాము,జిట్టగోని మల్లేశం,బండారు శ్రీనివాస్,పందుల సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనికి చేసినా ఏంఎల్ఏ

**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామం లో పర్యటనలో భాగంగా తమ దృష్టికి వచ్చిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూఎజ%)లో అధికారుల నిర్లక్ష్యం విషయమై ఎంఎల్ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకస్మిక తనికీ నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బందిని విచారించి జిల్లా అధికారి %ఐవీనూ% వెంకటేశ్వర్ రావుతో మాట్లాడి వెంటనే విధులకు హాజరుకాని వారికి తక్షణమే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు



# ఇందిరమ్మ గృహా నిర్మాణాలను పరిశీ లించిన జిల్లా కలెక్టర్



**- నూనె గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన కలేక్టర్ హనుమంతు రావు**

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఇందిరమ్మ గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు గడువు లోపు నిర్మాణం పూర్తి చేసుకుని ఇందిరమ్మ ఇండ్ల బిల్లు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు నూనె గూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు అనంతరం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువులు షాపును పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సీజన్ కు అవసరమైన ఎరువులు పురుగుమందులు రైతులకు



అందుబాటులో ఉంచాలని రైతుల మీద భారం పడకుండా యూరియా బస్తాలకు పురుగుమందులు లింకుపెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే షాప్ యజమానులపై చర్యలు తీసుకుంటామని అన్నారు నూనె గూడెం గ్రామానికి గీతా కార్మికుల్ని వికలాంగున్ని ఆప్యాయంగా పలకరించి నర్సిరెడ్డిని సైకిల్ పాతగా అయింది దరఖాస్తు చేసుకోలేకపోయావా ఎంపీడీవో గారు వెంటనే ఇతనికి కొత్త సైకిల్ ఇప్పించండి ఆదేశాలు జారీ చేశారు వీరితోపాటు ఎంపీడీవో పి దేవేందర్ రావు ఎంపీవో సలీం పంచాయతీ కార్యదర్శి ఎండి మునోహర్ ప్రియాంక గృహ నిర్మాణ శాఖ ఏఈ కావ్య శ్రీ తదితరులు ఉన్నారు.



# అమ్మవారు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** చర్ల మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమ్మవారిని వేడుకున్నారు.మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన చర్ల మైసమ్మ బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజీరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, అదేవిధంగా పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉంచాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప,మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, గోపాల్ ముదిరాజ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. శంషాబాద్ డిసిపి రాజేష్

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. శంషాబాద్ డిసిపి రాజేష్ రాజేష్ అన్నారు. శంషాబాద్ డిసిపి రాజేష్ అన్నారు మంగళవారం శంషాబాద్ డిసిపి కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూఅవాంఛనీయ సంఘటనలు జరగక వినాయక పండుగ సందర్భంగా శంషాబాద్ మండలంలోని వివిధ వినాయక కమిటీ సభ్యులతో ఆర్.జి సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ గ్రామంలోనైనా వినాయక విగ్రహాన్ని నిలబెట్టాలంటేపోలీసుల వద్ద అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు తప్పవు అన్నారు.



# సిపిఎస్ విధానం అంతమే పిఆర్టియు టీయస్ లక్ష్యం

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యాయ జేపీసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సిపిఎస్ అంతమే లక్ష్యంగా పిఆర్టియు టీయస్ సంఘం పని చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేపీసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ జేపీసీ అధ్యక్షులు భావండ్ల వెంకటేష్, ఉద్యోగ జేపీసీ జిల్లా సెక్రెటరీ జనరల్ పి.రాజశేఖర్ రావు లు హాజరై మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగస్తులకు ఆశనిపాతంగా మారి నటువంటిటువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్టియు టీఎస్ పూనుకుందని, దానిలో భాగంగానే రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు తలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన మహాధర్నా పోస్టర్ ను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ....

సిపిఎస్ ను సంపూర్ణంగా అంతం చేసి ఓపిఎస్ ను తీసుకొచ్చే బాధ్యత పిఆర్టియు సంఘం తీసుకుందని, ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై, ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహాధర్నా ను విజయవంతం చేయాలని తెలియజేయడం కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, తుమ్మల సురేందర్ రెడ్డి, సంఘం నాయకులకులు సభావత్ బిచ్చ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు బల్మూరు రామచంద్రరావు, 20 మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించిన ఆర్ కె సేవా ఫౌండేషన్



**దేవరకొండ టౌన్ ఆగస్టు 19 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...**దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక సూచనల మేరకు పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళ పోలీసుల కు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం ను ఆర్ కె సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను అధ్యక్షతన మంగళవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ పాల్గొని కార్యక్రమానికి వచ్చిన ఎస్ ఐ మౌనిక , ఎస్ ఐ సాలకమ్మ లకు కృతజ్ఞతలు తెలిపి, వారి సమక్షంలో ఇటీవల విడుదల అయిన కూలి సినిమాలో ఫైటర్ పేరు తెచ్చుకున్న జాగటి ఆకాష్ మరియు ఇండియా నేపాల్ టీ 20 క్రికెట్ టోర్నమెంట్లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు పొందిన వెంకటేష్ ను సన్మానం చేయడం జరిగింది. అనంతరం ట్రైనింగ్ కు వచ్చిన మహిళా పోలిసులకు ఫౌండేషన్ వారు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు అన్వర్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఉమేర్,మాకబుల్, టీ ప్రతాప్,గుండాల వెంకట్,అంజి,శివ రామరాజు, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో 'స్పెషల్ ఆఫీసర్ల జాడేది'?

కాకపోవడం, వారి పాలన పై దృష్టి పెట్టకపోవడంతో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. మరికొన్ని నెలల వరకు సర్పంచ్ ఎన్నికలు ఉండే అవకాశం లేకపోవడం,స్పెషల్ ఆఫీసర్లు గ్రామ అభివృద్ధికి దృష్టిసారించకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని మండలంలోని ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు పంచాయతీలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొని, గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించుకోవాలన్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు కేటాయించిన స్పెషలాఫీసర్లు గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామాలు చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి గ్రామాలు అపరిశుభ్రంగా తయారయ్యాయన్నారు.

# వ్యవసాయ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్, రాజకుమార్, భాను ప్రకాష్ హాజరై ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులపై తీసుకునే చర్యలు, వాటి నివారణ కోసం ఉన్న చట్టాలు, వాటికి విధించే శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే పరిణామాలపై వారికి వివరించడం జరిగింది. కళాశాల అసోసియేట్ డాక్టర్ జి గోవర్ధన్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ అన్న పదం వినపడకూడదని విద్యార్థులకు సూచించారు. జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాలలోనీ వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఓ ఐ ఎస్ ఏ తదితరులు హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, స్లొగన్స్ రైటింగ్, బహుమతులు అందజేశారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ డే సెలబ్రేషన్స్

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహాదేవపూర్ యూనియన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెమెరా సృష్టికర్త ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి డాక్టర్ మాధవి జ్యోతి ప్రజ్వలన చేశారు సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకోవడం జరిగింది. అనంతరం మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్ మరియూ పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల పెద్ద నరసింహస్వామి, కోశాధికారి పెండ్యాల చిన్న నరసింహస్వామి, ఉపాధ్యక్షుడు కావేరి సంతోష్, గౌరవ అధ్యక్షులు బుర్ర లింగయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, జయంత్ మరియూ యూనియన్ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మండల స్థాయి బోధన అభ్యాసన సామాగ్రి ప్రదర్శన

**నారాయణపేట ప్రతినిధి 19( క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు షా గార్డెన్లో మండల స్థాయి బోధన అభ్యాస సామాగ్రి ప్రదర్శనను స్థానిక ఎంఈఓ బాలకిష్టప్ప ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోని బోధించే సామాగ్రిని వారు ప్రదర్శన రూపకంగా ప్రతి ఒక్కరికి చూపించారు. ప్రతి సబ్జెక్టు నుంచి 15 అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మాజీ సర్పంచ్ అరుణ వెంకట రాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ సిపిరి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకుడు వీరేష్ గౌడ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సవిత, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, భాస్కర్ ,రవీందర్ ,భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో..ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్, కాటారం (భూపాలపల్లి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న జరుపుకుంటారు. ఈ రోజు ఫోటోగ్రఫీ యొక్క కళ, నైపుణ్యం, శాస్త్రం మరియు చరిత్రను జరుపుకుంటుంది. ఫోటోగ్రఫీని ఒక కళగా, వృత్తిగా, శాస్త్రంగా మరియు చరిత్రను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇదే క్రమంలో కాటారం శ్రీ అయ్యప్ప ఫొటో అండ్ వీడియో గాఫర్స్ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ప్రపంచ ఫొటో గ్రాఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్మడి సందీప్, ప్రధాన అధ్యక్షులు తోట మాధవ్, ప్రధాన కార్యదర్శి బుల్లెడ్ల రాజబాబు, కోశాధికారి నారా నరేందర్, గౌరవ అధ్యక్షులు మేకల రమేష్ మరియూ రాజేశ్వరి, లక్ష్మి, పుష్పలత, ఇనుగాల ప్రకాష్, శ్రవణ్, నల్లవేణి దేవేందర్, బింగి ధనుంజయ్, పారిపెల్లి శ్యామ్, దినేష్, ప్రసాద్, సుమన్, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రామగుండం సి.పి గారి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ ఇంచార్జి SI లావణ్య గారి ఆధ్వర్యంలో గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని నారాయణ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 19 న్యూస్:** అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, స్నేహలత సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ రజిని మరియు %ూా.ా%. శ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు అకాడమిక్ డీన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు19 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని మంగళవారం రోజు నిడ్చింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి లింగయ్య మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని, పాత ఇండ్లలో ఉండరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24ీ7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు



సమాచారం ఇవ్వాలని డీఎస్పీ లింగయ్య తెలిపారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపు

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 19(క్రైమ్ మిర్రర్):** ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పోచంపల్లి పట్టణ, మండల బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు క్లాసు బోధించడానికి విచ్చేసిన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ మతోన్మాద ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల మీద దాడులు చేస్తూ ఇదేమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పైన నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను, అడవులను తన అనియాయులైన అంబానీ, అదానీలకు, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, స్వేచ్ఛ లాంటి వాటిని తొలగించి తన మనువాద ఎజెండను ప్రవేశపెట్టాలని చూస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో విద్య, వైద్యం, ఉపాధి సామాన్య మానవునికి అందే పరిస్థితి లేదని అన్నారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచడంతో పేదలు రెండుపూటల తిండి తినే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని స్కైలాబు బాబు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పెన్షన్ దారులు నూతన పెన్షన్లు ఇవ్వకపోవడం, పెంచి ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి వెంటనే ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని అన్నారు. గ్రామాలలో పాలకవర్గం లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. ప్రజలు తమకు ఉన్న సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉన్నదని అన్నారు. గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20 నుండి 25 వరకు గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేసి గ్రామపంచాయతీల ముందు ఆందోళన చేపడతామని, 28 నుంచి 30 వ తేదీ వరకు తహశీల్దార్ కార్యాలయాల ముందు దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ రెండు రోజుల క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం పోచంపల్లి పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ వ్యవహరించగా.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోట రామచంద్రారెడ్డి , మాజీ జిల్లా కమిటీ సభ్యులు సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పోచంపల్లి, బీబీనగర్ మండలాల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, యస్.డి ఉమర్ పోచంపల్లి పట్టణ , మండల, బీబీనగర్ సంబంధించిన మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, నోముల కృష్ణారెడ్డి, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, కోటా అశోక్, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బోయపల్లి పుష్పలత, గూడూరు రాంమిరెడ్డి, సామ జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, బేతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## CPS రద్దు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**అనంతగిరి ఆగస్టు 19 ( క్రైమ్ మిర్రర్ ):** %జూూా% రద్దు కోసం సెప్టెంబర్1 వ తేదీన %ూ=ుఖ యా% చేపట్టిన మహాధర్నా పోస్టర్ ను %వీ=జ% అనంతగిరి నందు %ూ=ుఖ యా% అనంతగిరి మండల శాఖ పక్షాన ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో %ూ=ుఖ యా% సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ బొల్లికొండ కోటయ్య గారు మాట్లాడుతూ %జూూా% ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని,హైదరాబాద్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమం విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %ూ=ుఖ యా% అనంతగిరి మండల అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఖాన్ గారు , సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రామినేని సతీష్ గారు ,గోపతి కనకరావు గారు, గోవిందరెడ్డి గారు , షేక్ మస్తాన్ గారు, శ్రీదేవి గారు, వీరస్వామి గారు,వీరబాబు గారు,అనంతగిరి మండల రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు మండల బాధ్యులు మరియు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారుద

## పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్.సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ ఆగస్టు 19:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. సిపి గారు వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్ సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ ఉన్నారు.




# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన సిపి గారు

**యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 19 న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. గౌరవ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్?ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24ఐ7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు. సీపీ గారి వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలే..

- ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పెద్దపీట
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి( ఊరుకొండ):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు తెలంగాణ అనుపాలించి రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు పెద్దపీట వేస్తూ రేషన్ కార్డులను అందజేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండలం ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై మండల వ్యాప్తంగా మంజూరైన 163 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో ఉన్న రేషన్ కార్డులలో 1619 మంది సభ్యులను జత చేసినట్లు తెలిపారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు.. పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం చేకూరుస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. అలాగే మండల పరిధిలోని గుడిగాన్ పల్లి,మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరుకొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులపై ప్రైవేటు సర్వే చేయించాలని ఆదేశించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మండల అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, ఎమ్మార్వో యూసుఫ్ ఆలీ, అధికారులు, ఊరుకొండ పేట దేవాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, దేవాలయం కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు పర్వత రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం

- న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు
- చోరీ కేసులు ఛేదించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు...
- టౌన్ ఏసీపీ రమణమూర్తి
- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు
- రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా,



వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# మా గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయించండి...!

- ఎమ్మెల్యేను కలిసి వివరించిన బాగాళ్ల నర్సింహా

**క్రైమ్ మిర్రర్:కొందుర్గు:-** విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని మహాదేవ్ పూర్ గ్రామ యువ నాయకుడు బాగళ్ల నరసింహ్మ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బాగళ్ల నరసింహ కలుసుకొని మహా దేవ్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం కు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడను నిర్మించేలా చూడాలని ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ ని కోరగా అందుకు వారు స్పందించిఈ సమస్య పరిశీలించి




పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని యువకుడు బాగాళ్ల నర్సిములు అన్నారు.

# కంటికి మరోక్కసారి పరీక్షలు

- కంటి ఆపరేషన్లు చేయించుకున్న 171 మందికి సెకండ్ రివ్యూ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జూలై 13న మండలంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో, 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 220 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. కంటి ఆపరేషన్లు పూర్తయిన వారి కన్ను పనితీరు, ఎలా ఉందనే దానిపై మంగళవారం మర్రిగూడలో డాక్టర్లు మరోసారి కండ్లను పరీక్షించారు. ఆపరేషన్ చేసిన కన్ను పనితీరును, కంటిచూపును పరిశీలించి, సలహాలు సూచనలు అందించారు. వైద్య శిభిరంలో ఆపరేషన్ అవసరం లేకుండా, దూరపుచూపు దగ్గరచూపు సమస్యతో, బాధపడుతున్న వారిని ఎంపిక చేసి వారికి కళ్ళజోళ్ళు అందించారు. మండలంలోని వివిధ



గ్రామాలకు చెందిన 245 మందికి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉచితంగా అందించిన కళ్ళజోళ్లను, స్థానిక నాయకులు పంపిణీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి వల్ల, ఉచితంగా అందించిన కళ్ళజోడు పెట్టుకొని పేపర్ క్లియర్ గా చదువుతున్నామని, రాజగోపాల్ రెడ్డి నాలుగు కాలాలపాటు చల్లగా బతకాలని ప్రజలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా మునుగోడులో సిపిఎం నాయకులు పర్యటించారు.చౌటుప్పల్ రోడ్డు నుండి చిట్యాల రోడ్డు బ్రిడ్జి వరకు బైపాస్ నిర్మాణం చేపట్టాలని ,పట్టణములో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యుడు బండ శ్రీశైలం, సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు శ్రీను, పాలకూరి రాజు, సాయమ్మ , సైదులు, సత్యనారాయణ, అనిల్ పాల్గొన్నారు.

# ఏసిబి వలలో తహశీల్దార్ సర్వేయర్



**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** అమనగల్లు మండల తశీల్దార్ లలిత సర్వేయర్ రవి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు బాధితుడి అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి, కొన్ని కరెక్షన్ కొరకు తహశీల్దార్ లలిత,సర్వేయర్ కోటరవి పిర్యాదు దారుడి నుంచి 50వేలు లంచం డిమాండు చేసినట్లు హైద్రాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు పిర్యాదు దారుడు నుండి గత నెల 29న తహశీల్దార్ లలిత 50వేలు తీసుకున్నట్లు మరో 50వేలు డిమాండు చేయడం అదేవిధంగా సర్వేయర్ కోట రవి 50వేలు డిమాండు చేయడం తో పిర్యాదు దారుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు మంగళవారం ఉదయమే ఏసిబి అధికారులు కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అమనగల్లు తహశీల్దార్ కార్యాలయనికి చేరుకొని విచారణ చేపట్టారు విచారణలో తహశీల్దార్ సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

# తల్లి త్యాగం శ్రమ ప్రోత్సాహంతో పిహెచ్ డి పూర్తి

- కోదాడ ప్రాంత వాసికి పిహెచ్ డి డాక్టరేట్ ప్రధానం

**కోదాడ ఆగస్టు 19 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: కోదాడ పట్టణానికి చెందిన మాడభూషణం రాజ్యలక్ష్మి (కరుణ టీచర్) ప్రైవేట్ పాఠశాలలో చిన్న ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగిస్తూ భర్త తన పిల్లల చిన్నతనంలోనే దూరమయ్యారు, తన పెద్ద కుమారుడితో పాటు రెండో కుమారుడు గోపికృష్ణను ఉన్నత విద్యను నేర్పించి తన త్యాగంతో, ప్రోత్సాహంతో కుమారుడిని ఉన్నత స్థాయి విద్య పిహెచ్ డి వరకు పూర్తి చేయించిన తల్లి త్యాగం మరువలేనిది, వివరాల్లోకి వెళితే కోదాడ ప్రాంతానికి చెందిన మాడభూషణం గోపికృష్ణ భౌతిక శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేశారు కోదాడ పట్టణంలో డిగ్రీ వరకు పూర్తి చేసి హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం శ్రీనిధి ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 2010 నుండి సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ కొనసాగుతున్నారు పీహెచ్డీ పూర్తి చేయటం పట్ల తనకు విద్య నేర్పిన గురువులకు అధ్యాపకులు సహచరులకు బంధుమిత్రులకు ముఖ్యంగా తన భార్య వైష్ణవి,పిల్లలు శ్రీభార్గవి, కొడుకు శ్రీహన్, సోదరుడు వెంకటేష్ అతని కుటుంబ సభ్యులు మరియు తోటి మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగా ప్రగతి విద్యా నిలయం వ్యవస్థాపకులు కొండపల్లి మురలీధర్ రావు వారి కుటుంబం మరియు స్నేహితులను ఎంతో రుణపడి ఉన్నానని గుర్తు చేశారు.





# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా

**మంత్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న మాధగోని వెంకటేష్ గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 19(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19, 2025 ఐ%ఆ% పిఆర్ తెలంగాణ ప్రభుత్వ%శీ% మంగళవారం హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఐ%ఆ% పిఆర్ తెలంగాణ ప్రభుత్వము సమాచార,పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం-2025 ఫోటోగ్రఫీ రాష్ట్రస్థాయి కాంపిటేషన్లో నిర్వహించారు. 744 ఫోటోలు పోటీ పడగా నేను తీసినటువంటి ఫోటోకి చేయూత పెన్షన్ పథకం కేటగిరీలో 5,000 రూపాయలు క్యాష్ అవార్డు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన మదగోని వెంకటేశంగౌడ్(తేజ) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, క. రామకృష్ణారావు, ఐ.ఏ.ఎస్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం అధ్యక్షత సిహెచ్. ప్రియాంక, ఐఏఎస్ స్పెషల్ కమిషనర్, ఐ అండ్ పిఆర్ డిపార్ట్మెంట్, తెలంగాణ ప్రభుత్వం చేతులమీదుగా అవార్డు అందుకున్నాడు.ం

# ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పదివేల నగదు అందజేత

**కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొడ్డేటి లక్ష్మీనరసింహ**

**క్రైమ్ మిర్రర్(మర్రిగూడ):-** విద్యార్థుల ప్రతిభను గుర్తించి చదువుపట్ల ఆసక్తి పెరిగే విధంగా, ఏదో ఒకరకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తే, ఉన్నత శిఖరాలకు చేరుతారని దామెర భీమనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొడ్డెట్టి లక్ష్మీనరసింహ అన్నారు. మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల నుండి, పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, అయిన జిల్లా భవానికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, గొడ్డెట్టి లక్ష్మీనరసింహ మంగళవారం పదివేల రూపాయల చెక్కును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను చదువుపట్ల ప్రోత్సహించడం చాలా అవసరమని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏదో రకంగా ప్రోత్సహిస్తే, వారిని చూసి మిగతా విద్యార్థులు కూడా చదువుపట్ల ఆసక్తి కనపరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామయువకులు, జిల్లా శంకర్, ఎలుకపల్లి లింగయ్య, సురేష్, మధు, నరసింహ, ప్రవీణ్, శివ పాల్గొన్నారు.



# సమాజంలో మార్పు కోసం సామాన్యుడి వేదన

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** సమర్థవంతమైన నాయకుడు కావాలి సమాజంలో మార్పు కావాలి అనుకునే ప్రజలు సమర్థవంతమైన నాయకుడు ఎన్నుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారు? ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చే హామీలకు ఎందుకు లొంగుతున్నారు? అమలు కాని హామీలతో నాయకులు పదవులు కీర్తించడంలో ప్రజల పాత్ర లేదా ముమ్మాటికి ఉంది.. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడంలో ప్రజల చేతిలో ఉన్న ఆయుధాన్ని (ఓటు..) సమర్థవంతంగా వినియోగిస్తే సమాజంలో మార్పు తప్పకుండ వస్తుంది. పైసలిస్తే ఓటేస్తాం అనే వారికి ప్రశ్నించే హక్కు లేదు.. జెండాలు మారిన వాటిని మోసే కార్యకర్తలు మాత్రం మారడం లేదు, జెండాల వెనుక ఉన్న అజెండా ప్రజలకు తెలిసేది ఎప్పుడు, రాజకీయం అంటే ఒక ఉద్యోగం కాదు ప్రజా సేవకులుగా తాము మోసే బాధ్యత అని నాయకుడు గుర్తించిన రోజే కదా సమాజంలో మార్పు మొదలయ్యేది. ఎందరో మేధావులు రాసిన వాక్యాలను గ్రంథాలయాల్లో పొందుపరిచే నేటి సమాజం మార్పును ఆశిస్తుందా, ఎన్నికల కోసం లక్షలు వెచ్చించే నాయకులు ప్రజలను చైతన్య పరిచి గ్రామాభివృద్ధి తోడ్పడుతారా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఎన్నికలు అంటే ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పండగ



కాదు ప్రజలను చైతన్య పరిచే ఒక ప్రక్రియ.. సమర్థవంతమైన నాయకుడు ఎన్నుకోవడంలో ప్రజలు తీసుకునే ఒక నిర్ణయం. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆలోచించని మేధావులు సర్వేజనా సుఖినోభవంతు ఆడడంలో అర్థం ఏమిటి?

# పేదల పెన్నిధిగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి

**అనారోగ్యంతో బాధపడుతున్న ఆంబోతు బల్వంకు ఎల్ఓసి.**

**అందచేసిన నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్పీటిసి పాశం**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని ఖుదాబక్షుల్లి గ్రామపరిధిలో ఉన్న, సాయిబండ తాండాకు చెందిన ఆంబోతు బల్వం అనారోగ్యంతో బాధ పడుతుండటంతో, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యంకోసం చేరాడు. ఈ సందర్భంగా మునుగోడు శాసన సభ్యులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, మూడు లక్షల యాభై వేల రూపాయలు మంజూరైన ఎల్ఓసిని, నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, మర్రిగూడ జెడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా, బాధిత



కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పందుల పాండు గౌడ్, సురేష్, ఆంబోతు హనుమంత్, తదితరులు ఉన్నారు.

# వర్సిటీలో ప్రారంభమైన అగ్రికల్చర వెటర్నరీ, ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ కు పీజేటీఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ ఎంసెట్ - 2025 లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్షిత కు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బీవీఎస్సీ లో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు. 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు. అలాగే 273 ర్యాంకర్ సత్యనారాయణ రెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316 ర్యాంకర్ ఆర్ . మధుమిత, 362 ర్యాంకు పొందిన ఎస్. హరిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసీఏఆర్ గుర్తింపు ఉందని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ జయలక్ష్మి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ, అనుబంధ కోర్సుల కు ఉన్న ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాల గురించి వివరించారు. ఈ నెల 23 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతుంది.





## ఆశావర్కర్లు, ఎంప్లాయిస్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సీఐటీయూ గండిపేట మండల నాయకులు చాపల రమేష్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వం ఆశావర్కర్లు, ఎంప్లాయిస్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గండిపేట మండల నాయకులు చాపల రమేష్ అన్నారు. కార్మికుల సమస్యలపై మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఫిక్స్డ్ వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారన్నారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. సమస్యల పరిష్కారం కోసం జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు. వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గండిపేట మండల నాయకురాలు శంకరమ్మ, లత, శ్రీదేవి, కవిత, పద్మ, సులోచన, మమత, కార్మికులు వీరితో పాటు ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి గునుగుర్తి పద్మారావు. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయిస్తున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు నిధులను మంజూరు చేయిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ శివగంగా కాలనీకి 38 లక్షల రూపాయలు రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శాంక్షన్ చేయాలని కార్పొరేషన్ కమీషనర్‌కు సిఫారస్సు లేక జారీ చేశారు. గత కొద్ది రోజులుగా వర్షాలకు రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో కాలనీ వాసులు సమస్యను స్థానిక నాయకుడు హరీష్‌గౌడ్ చొరవతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని కమీషనర్‌కు ఫోన్‌లో ఆదేశించారన్నారు. శాంక్షన్ చేయమని సిఫారసు లేఖను కాలనీ వాసులకు అందించారు. దీంతో కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరీష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వినయ్‌కుమార్, విక్రాంత్, ఫిరోజ్, సంతోష్, మధు, కార్తీక్, ప్రశాంత్, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, సునీల్, శివారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేర సమీక్షా సమావేశం



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన, నెలవారి నేరసమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గ్రేవ్, కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు, ప్రతికేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు, ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి సిసిటియన్ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి, కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై, ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు, చాలాకాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా, కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ, సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. గ్రామపోలీసు అధికారులు, ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి, ప్రజలతో మమేకమవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా, గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ, ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి కానీ, లేదా యన్సిఆర్పి. %ట్రీజాం://ఇఇఇ.ఎఎవతీ-ఎతీఅఎవ.గ్రశీజ.అఅ%/ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవేరోడ్డును కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే, నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ, ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో, ప్రమాదాల నివారణ కృషి చేయాలన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీరోజు డ్రంక్అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై, ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో, రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మురం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారు మళ్ళీ రిపిటెడ్ గా దొంగతనాలకు పాల్పడితే, గ్యాంగ్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, క్రయవిక్రయాలపైన, జూదం, పిడియస్ అక్రమ రవాణా లాంటి వాటిపై, ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్నబీ పండుగలను పురస్కరించుకొని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచినవారు ముందస్తుగా, జిల్లా పోలీసులకు ఆన్లైన్ %ట్రీజాం://జాశీశ్రీఅఎవజాశీశీఖ్రీ.ంజాశీశ్రీఅఎవ.గ్రశీజ.అఅ/అఅవఇ.ట్రీఎ% లింక్ ద్వారా, సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జిల్లా పోలీసు అధికారులు ఆడిషనల్ ఎస్పీ జి.రమేష్ ఉత్తమ సేవ, ఆర్ఎస్ఐ అశోక్ లకు మహోన్నత సేవా పథకం, యస్ఐ ఖాలీలుల్ల ఖాన్, ఏఎస్ఐలు వెంకట్ రెడ్డి, రవి ప్రసాద్, ఏఆర్ యస్ఐలు యాదగిరి రెడ్డి, రవి కుమార్, హెడ్ కానిస్టేబుల్ మోహన్ రావు, గోవర్ధన్ రెడ్డిలకు సేవా పతకాలు అందజేశారు. ఈ సమావేశంలో ఎఎస్పీ మౌనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డిసిఆర్బి డీఎస్పీ రవి కుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు, యస్ఐలు పాల్గొన్నారు.